
# ముడిసరుకు

## కొడవటిగంటి కుటుంబరావు



కలకాదని స్పష్టంగా చెప్పగలను. నిజంగా జరిగిందని మిమ్మల్ని నమ్మించటానికి ప్రయత్నించటంలేను. ఎందుకంటే, మీరు నమ్మరు. అబద్ధాలు నిజంగా రాస్తే నమ్మేవాళ్ళు లేరనికాదు — వేల సంఖ్యలో ఉన్నారు.

కాని అబద్ధాలు నిజంలాగా రాసే శక్తి, అనేకమందికి ఉన్నట్టుగా, నాకు లేదు. అందుచేత నేను చెప్పబోయేది నిజమూ కాదు, పూర్తిగా అబద్ధమూ కాదు ఇది ఒకానొక మనస్థితిలో కలిగిన అనుమానాస్పదమైన అనుభవం.

"ఏమిటో రాస్తున్నావు? కథ కాదు కద?"

తలఎత్తి చూశాను. చాలా హుందాగా, పాశ్చాత్య నాగరికత ఉట్టిపడేట్టున్నాడు. అపరిచితుడు.

"కథకాదు నిజం, ఉత్తరం రాసుకుంటున్నాను. మీ రెవరు?" అని అడిగాను.

అడిగిన దానికి సమాధానం చెప్పకుండా, "కథలు రాయటం మానేశావుట?" అని అడిగాడు.

"చాలా పాతవార్త."

"నీకు పాత్రలు దొరకటం లేదటగా? ఆ మాట స్పష్టంగా చెప్పక ఏదో సాహిత్య సిద్ధాంతాలు చెబుతున్నావుట! నన్ను పాత్రగా పెట్టి కథ రాసుకో!" అన్నాడతను. హరిశ్చంద్రుడు. విశ్వామిత్రుడికి చతురంభోధి పరీతభూతలము మెల్లన్ నీకు దానంగా ఇచ్చేస్తున్నాను. తీసుకో అన్న స్పిరిట్‌లో.

"తమర్ని నేను ఎరగనే!"

"నాన్సెన్స్ నువ్వు పాశ్చాత్య సాహిత్యానికి దూరమై ఒక తెలుగు కథ అయినా రాయలేని దుస్థితికి వచ్చావు. కనీసం తెలుగు కథకులు పాశ్చాత్య హృదయంతో రాసిన కథలన్నా చదివి, ఇన్‌స్పైర్ కాలేవు. నీకిది గొప్ప అవకాశం."

"లాభం లేదు. నాలో తెలుగు హృదయమే జబ్బు జబ్బుగా ఉన్నది. పాశ్చాత్య హృదయమంటే—"

గిరుక్కున వెనక్కి తిరిగి వెళ్ళిపోయాడు. నేను విచారించలేదు. నాకు

ఆనేగి మణిగి ఉండే పాత్రలంటే ఎంత రోతో, నామీద దాష్టీకం చేసే పాత్ర లన్నా అంత అసహ్యమ్మే. కథలు రాసే వాడికీ, పాత్రలకూ మధ్య ఎంతో ఆత్మీయత ఉండాలి

"వేగిరం! వేగిరం! నా కవతల ఏవో వో బోలెడన్ని పనులు న్నాయి. ఇటు వేసి వచ్చానుగదా అని చుట్టపు చూపుగా చూసి పోదావనీ—"

గొంతూ, యాసా పరిచితంగాఉన్నది

"మీరు గుర్తు రావటం లేదు. ఈమధ్య బుర్ర సరిగా పనిచెయ్యటం లేదు. అంచేత—"

"దారుణం! ఎంత చెడ్డా మీకు కొంత ఖ్యాతి తెచ్చిన వాణ్ని. నన్ను అలాగే పదిలేశారేవిటి చెప్మా. వాకబుచేసి పోదామని—"

గుర్తు వచ్చాడు. మంచి బ్రాహ్మడు! నేను ఉపయోగించిన పాత్రలన్నింటిలోకి పౌరాణిక మనస్తత్వంగల పెద్ద మనిషి. కాని నన్ను బెదరగొట్టాడు. ఆయనను తలచుకుంటేనే వణుకుపుట్ట సాగింది. అంతభయం కలిగించే వాడితో ఆప్యాయత ఏమిటి? కాని ఆ మాట ఆ పెద్ద మనిషితో ఎలా చెప్పను.

"రండి, రండి, పరధ్యానంగా ఉండి చప్పున పోల్చలేక పోయాను. "సీతప్ప గారూ? నేను మీకు చాలారుణపడి ఉన్న మాట నిజమేగాని. అస్త్రసన్యాసం చేసే శాను. కథలు రాయటం లేదు."అన్నాను క్షమాపణపూర్వకంగా.

క్షమాపణకు ఆ మహానుభావుడు అడ్డు దేను. ఏమంటే. నేను దాదాపు అయిదు వందల కథల దాకా రాసినా, మనస్సులో శాశ్వతంగా మెదిలే పాత్ర ఒక్కటి కూడా రాయలేదని నా మెలు కోరిన అభిమానులే చెప్పారు. అలాటి పరిస్థితిలో ఈ సీతప్పగారు కొందరి మనస్సుల్లోనఖనా మెదలగలిగారు ఆయన నాకు కొంత కీర్తి తెచ్చిన మాటలో అతిశయోక్తిలేదు. అలాటి పరిస్థితిలో ఆయనను చూసి నేను భయపడ డమూ, మళ్ళీ మళ్ళీ ఉపయోగించలేక పోవటమూ నా దురదృష్టం. బారిష్టరు పార్వతీశాన్ని. కాంతాన్ని. నా కన్న గొప్ప రచయితలు జుట్టునెరిసి పళ్ళూడినదాకా ఉపయోగించుకున్నారు. కన్యాశుల్కంలోకల్లా హెచ్చు అయోమయం కలిగించే గిరీశం పాత్రను ఎంతమంది ఉపయోగించుకున్నారో లెక్కలేదు. ఈ సీతప్పగారు నాకూ పనికిరాక, ఇంకోరికి పనికిరాక, నాలుగు కాలాలపాటు నిలిచే పాత్ర కాలేకపోవటం చూస్తే దానికి వచ్చిన కాస్తపాటి పేరూ ఉత్తుత్తదేమో అని అనుమానం కల క పోదు. ఏమైనా ఇందంతాఆయనతోఅనటంమర్యాదకాదు.

"మీరు తొందరగా ఉన్నట్టున్నారు. నేను ఏ కార్యణం చేతనన్నా కథలురాయ దలిస్తే మీకు తప్పక కబురు చేస్తాను." అన్నాను.

సీతప్పగారు ముసి ముసి నవ్వులు నవ్వుతూ,"ఆ మాటన్నారు చాలు.వస్తా" అంటూ వెళ్ళిపోయారు.

నేను రాసే ఉత్తరం ఎక్కడి దాకా వచ్చిందీ చూసుకుంటుండగా ఒక పెద్ద తుగిడీ వచ్చి పడింది అంతా కుర్రకారు ఆడవాళ్ళూ మగవాళ్ళూ కూడా సినిమా హాల్స్ దగ్గరా, హైక్లాస్ హోటల్స్ దగ్గరా, సినిమా ప్రొడ్యూసర్ల ఇళ్ళల్లోకి వొస్తూ, పోతూనూ కనిపించే సజ్జు అందాకా దేనికీ, ప్రతి కుర్రాడూ ఓ సినిమా హీరోలాగున్నాడు. ప్రతికుర్రదీ

ఒక చేప్ సీన్ హీరోయిన్‌లాగా ఉంది.

వీళ్ళంతా ఎవరు? ఎందుకొచ్చారు? అమాటే అడిగాను.

"సుహాగాహ మిమ్మల్ని పెట్టి నావెల్స్ రాసెయ్యండి. సినిమా కథలకు కటకటగా ఉన్నది. మీలాటి మరి పాత రచయితలకు గిరాకీ రాబోతున్నట్టు విని. మీకు ఉపయోగపడతామేమోనని వచ్చాం అన్నాడొక చుట్టల కంపెనీ అడ్వర్ టైజ్ మెంటులో లాటి "సింహం"

"థ్యాంక్స్. థ్యాంక్స్ మీరు వీర పాటువిన్నారు. నాచేత ఎవరూ సినిమాకు రాయించుకోరు. నేను ఎప్పుడన్నా సినిమా లను గురించి రాస్తే అది సినిమావాళ్ళకు ఎంత మాత్రమూ నచ్చదు. అయినా నన్ను జ్ఞాపకం పెట్టుకున్నందుకు కృతజ్ఞుణ్ణి.

అంతా ఎలా వచ్చారో అలాగే వెళ్లి పోయారు. వెళ్ళిపోయే ప్రతి అబ్బాయీ అమ్మాయి ఎవరి వేపో అసహ్యంగా చూసి. ఎడం తప్పుకుపోతున్నట్టు నాకు అనిపించింది. అవును ఆ వచ్చిన బృందానికి చాలా విరుద్ధమైన మనిషి ఒకడు నిలబడి. వెళ్లిపోయే వారి కేసి వింతగా చూస్తున్నాడు.

"ఎవరుమీరు? ఏం కావాలి?" అన్నాను.


ఆ మనిషి నాకేసి తిరిగి. "విప్లవ కారుణ్ణి! నన్ను గురించి ఓ కథరాయి" అన్నాడు, కొద్దిగా ముందుకు వస్తూ,

నాలో ఏదో ఆశ పుట్టింది. ఎన్నడూ విప్లవ రచన చేయలేదు. మంచి ఛాన్సు.

"రా. బాబూ వచ్చి కూర్చుని. నీ గురించి చెప్పు, కథ రాయగలనేమో చూస్తాను," అన్నాను.

"నా గురించి నే చెప్పుకోగలిగితే నువ్వు దేనికీ?" అంటూ ఆ మనిషి.పిలు స్తున్నా వినిపించుకోకుండా వెళ్ళిపోయాడు.

## సంస్మరణ



**శ్రీమతి అందే కృష్ణవేణి, M. A.,**

జననం : 30-1-51

మరణం : 20-3-75

'దిగంతాలలో, దిక్కుల్లో,
వినువీధిలోని చుక్కల్లో,
కలిసిపోయావు నువ్వు-ఏనాడో !
అయినా —
నీ దివ్యస్మృతి వెలుగై,
అంధకార బంధురమైన -
మా శాపగ్రస్థ జీవితాలకు.
అనుక్షణం దారిచూపుతూనే ఉంది!'

నీ

**గోపీ, టిక్కూ.**